రుణమాఫీపై కొర్రీలు

- ల్యాండ్ టైటిల్ కలిగిన ప్రతి వ్యక్తికి వర్తించాలి
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి, జూన్ 17: హామీలను అమలు పర్చడం చేతకాక ప్రతి పథకం అమలులో కొర్రీలు పెట్టే కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో అధికారంలో కొనసాగే హక్కు లేదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 200 రోజులవుతున్నా ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతు బంధు గైడ్ లైన్స్ ప్రకారంగా ఎస్ఎల్‌బీసీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ణయం మేరకు ఎన్ఐసీ ద్వారా సెంట్రల్ గవర్నమెంట్ అనుసరించే జనాభా ప్రాతిపదికన రుణ మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనుభవం లేని రేవంత్ సర్కారు అనాలోచిత విధానాలతో రాష్ట్రవ్యాప్తంగా 66 లక్షల మంది రుణ మాఫీకి అర్హులుగా ఉన్నప్పటికి కేవలం 37 లక్షల మంది మాత్రమే అర్హులయ్యే దుస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలతో నర్సంపేట నియోజకవర్గంలో 72,860 మంది రైతులకు 27, 576 మంది మాత్రమే రుణమాఫీకి అర్హులవుతున్నారని పేర్కొన్నారు. ల్యాండ్ టైటిల్ కల్గి ఉన్న ప్రతి రైతుకూ రుణమాఫీ వర్తింప చేసేలా చర్యలు చేపట్టాలని, ప్రజల ఆగ్రహానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. సమవేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్, నాయకులు రాజారాం, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, గందె శ్రీనివాస్‌గుప్త, మోహన్‌రెడ్డి, శివాజీ, బొట్ల పవన్, వీరస్వామి, సుభాష్, ఆకుల సాంబరావు, ప్రకాశ్, ఎనకతాళ్ల రవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

మంత్రిని కలిసిన కలెక్టర్లు

మంత్రి సురేఖతో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్యశారదాదేవి

హనుమకొండ, జూన్ 17 : హనుమకొండ, వరంగల్ జిల్లాల నూతన కలెక్టర్లు పీ ప్రావీణ్య, సత్య శారదా దేవి మంత్రి కొండా సురేఖను మర్యాద పూర్వకంగా కలిశారు. హనుమకొండలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో మంత్రిని కలిసి పూల మొక్కలు అందజేశారు. మంత్రి నూతన కలెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాల అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికలపై కలెక్టర్లు చర్చించారు.

నీట్ అవకతవకలపై విచారణ జరిపించాలి

చెన్నారావుపేట, జూన్ 17: నీట్‌లో అవకతవకలపై విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రవి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ యూజీ ప్రవేశ పరీక్ష తీరుపై కేంద్ర ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌ను ప్రమాదంతో పడేసిందన్నారు. మార్కుల గందరగోళం, పేపర్ లీకేజీలు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్

పర్వతగిరి, జూన్ 17: మండలంలోని మూడెత్తుల తండాకు చెందిన జాటోత్ రవి కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు అరూరి రమేశ్ పరామర్శించారు. అదేవిధంగా పర్వతగిరి గ్రామానికి చెందిన మట్ట కుమారస్వామి, దేవీలాల్ తండాకు చెందిన గుగులోత్ మాంగ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ తండ్రి అమృనాయక్ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సబ్యులను ఓదార్చి ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతంగౌడ్, శ్రీనివాస్ నాయక్, సీఏ రాజు కొయ్యల తదితరులు ఉన్నారు.

నర్సంపేటలో అలయ్‌బలయ్ తీసుకుంటున్న ముస్లింలు

సంగెం: చింతలపల్లి ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఎల్‌బీ నగర్‌లోని ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నర్సంపేటలో సందేశం ఇస్తున్న మౌలానా మహబూబ్

ఖిలావరంగల్ ఈద్గా వద్ద ప్రార్థనలు

భక్తిశ్రద్ధలతో బక్రీద్

- జిల్లాలోని ఈద్గాలు, మసీదుల్లో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- ఒకరికొకరు అలయ్ బలయ్

జిల్లాలోని ముస్లింలు సోమవారం భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు. ఈద్గాలు, మసీదుల్లో నమాజ్ చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మత గురువులు దైవ సందేశాన్ని వినిపించారు. ఇబ్రహీం త్యాగ నిరతిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఎల్‌బీ నగర్‌లోని ఈద్గా ఘనీ అబ్దుల్ అజీజ్ మైదానంలో, వరంగల్ పోర్టురోడ్డులోని ఈద్గాలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

– నమస్తే నెట్‌వర్క్, జూన్17

నర్సంపేటలోని ఈద్గాలో మత గురువు మౌలానా మహబూబ్ ప్రసంగించారు. బక్రీద్ పండుగ త్యాగానికి చిహ్నమని అన్నారు. ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా అందరూ ఒకరికొకరు సహాయం చేసుకోవాలని సూచించారు. జామా మసీద్ కమిటీ అధ్యక్షుడు మున్షద్, గౌరవసలహాదారులు జావెద్, ఖలీల్, ప్రధాన కార్యదర్శి హబీబ్, కోశాధికారి సలావుద్దీన్, అయూబ్‌ఖాన్, కార్యదర్శి అజీజ్, ఇంతియాజ్, అజ్మత్‌పాషా పాల్గొన్నారు. ముత్తోజిపేట గ్రామంలో జరిగిన బక్రీద్ వేడుకల్లో మండల కో–ఆప్షన్ మాజీ మెంబర్ ఎండీ చాంద్ పాషా, ఎండీ మహబూబ్‌పాషా, ఎండీ యాకూబ్‌పాషా, ఎండీ రఫీ, రహీం, అజారుద్దీన్, అక్బర్‌పాషా, అఖీంపాషా, రజాక్, సాధిక్‌పాషా, అయ్యూమ్ తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంగెంలో మండల కోఆప్షన్ సభ్యుడు మ న్సూర్‌అలీ, ఎండీ ఖాజా పాషా, అజారుద్దీన్, రఫిక్‌పాషా, మైనుద్దీన్, అహ్మద్, ఎండీ ఇస్మాయిల్, జాఫర్, పాషా పాల్గొన్నారు. గీసుగొండ మండలంతో కార్పొరేటర్ సుంకరి మనీషాశివకుమార్, బీఆర్ఎస్ నాయకులు గోలి రాజయ్య, పిట్టల రాజు, నాగరాజు, రమేశ్ ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నెక్కొండ, వర్ధన్నపేట, ఖానాపురం మండలాల్లో పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ముస్లిం ఖుర్బానీ, సేమియాలు ఇతరులు, బంధుమిత్రులకు పంపిణీ చేశారు.

నర్సంపేట రూరల్ : ముత్తోజిపేటలో పాల్గొన్న ముస్లింలు

గీసుగొండ: జాన్‌పాక ఈద్గాలో ముస్లింల ప్రార్థనలు

రాయపర్తిలో ప్రార్థనలకు హాజరైన ముస్లింలు

త్యాగానికి ప్రతీక బక్రీద్

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

కాశీబుగ్గ/కరీమాబాద్, జూన్17: త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం ఎల్‌బీనగర్‌లోని ఈద్గా ఘనీ అబ్దుల్ అజీజ్ మైదానంలో, ఫోర్టు రోడ్డులోని ఈద్గాలో వరంగల్ ఎంపీ కడియం కావ్యతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. ఈద్గా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఫోర్టురోడ్డులోని ఈద్గాలో మంత్రి, ఎంపీలను ముస్లింలు శాలువాతో సత్కరించారు. ముస్లింలకు పండుగపండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గాల అధ్యక్షులు సాదిక్, ఎంఏ జబ్బార్, కార్యదర్శులు అబ్దుల్లా, సర్వర్‌పాషా, డాక్టర్ షేక్ హుస్సేన్, వాజిద్ పాల్గొన్నారు.

ముస్లింలతోపాటు ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య

'గ్రంథాలయ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం'

నర్సంపేట, జూన్ 17: గ్రంథాలయ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని లీడ్ గ్రంథాలయ వ్యవస్థాపకుడు, సాహితీవేత్త కాసుల రవికుమార్ అన్నారు. సోమవారం నర్సంపేటలో ఆయన మాట్లాడారు. ప్రతి ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటయ్యేలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రభు త్వం, ప్రజలు గ్రంథాలయాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. గ్రంథాలయాల అభివృద్ధికి పాటుపడుతున్న కాసుల రవికుమార్, శోభారాణిని పలువురు అభినందించారు. ఆచార్య కళాశాల ప్రిన్సిపాల్ జీజుల సాగర్, ఉపాధ్యాయులు రఘుపతి, నరసింహ, శ్రీనివాస్, పిట్టల సురేందర్, శివ, ఇసాక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లీడ్ గ్రంథాలయ వ్యవస్థాపకుడు కాసుల రవికుమార్

చెరువులో మునిగి ఒకరి మృతి

గీసుగొండ, జూన్ 17: గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ దూపకుంట చెరువులో ఈతకు వెళ్లిన ఒకరు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. కరీమాబాద్‌కు చెందిన ఆకుల ప్రభాకర్(59) తన కుమారుడు కోటేశ్వర్‌తో కలిసి సోమవారం ఈత కొట్టేందుకు దుపకుంట శివారులోని చెరువు వద్దకు వెళ్లాడు. చెరువులో దిగిన ప్రభాకర్ పైకి రాకపోవడంతో కట్టపై ఉన్న కోటేశ్వర్ 100 డయల్ చేశాడు. అగ్నిమాపక సిబ్బంది చేరుకొని చెరువులో మునిగిన ప్రభాకర్‌ను బయటకు తీశారు. కుమారుడు ఎంజీఎం దవాఖానకు తరలించగా వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు ధ్రువీకరించారు. కోటేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

రంగలీల మైదానంలో సీసీ కెమెరాలు

రంగలీల మైదానంలో సీసీ కెమెరాల మరమ్మతు చేస్తున్న సిబ్బంది

కరీమాబాద్, జూన్ 17: నగరంలోని ఉర్సు రంగలీల మైదానంలో అధికారులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఉర్సు బైపాస్ రోడ్డు నుంచి రంగలీల మైదానానికి వెళ్లే దారుల నుంచి మైదానంతోపాటు ఉర్సు చెరువు వద్ద సీసీ కెమెరాలను అమర్చారు. ఉర్సుగుట్ట, రంగలీల మైదానంలో నిత్యం వందలాది మంది ఆహ్లాదం కోసం వస్తుంటారు. ఆకతాయిలు మద్యం సేవిస్తూ ఇబ్బందులు గురిచేస్తున్నారు. దీంతో సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వాటి ద్వారా నిత్యం పర్యవేక్షించాలని కోరుతున్నారు.

సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా, జూన్ 17 : సివిల్స్‌లో ఉచిత శిక్షణకు 2024–25 సంవత్సరం ప్రవేశానికి సంబంధించి అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల వారు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ సంచాలకుడు జగన్‌మోహన్ తెలిపారు. http:// tsstudy circle.co.inలో వచ్చేనెల 10వ తేదీ వరకు వరకు దరఖాస్తు చేసుకోవాలని, జూలై 27న ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని, మెరిట్ ఆధారంగా ప్రవేశం కల్పిస్తామన్నారు. ఎస్సీ స్టడీ సర్కిల్ బంజారా హిల్స్ హైదరాబాద్‌లో సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు ఉచిత వసతి, భోజనంతో కూడిన శిక్షణ ఇస్తామన్నారు.

ఐదుగురిపై కేసు నమోదు

ఖానాపురం, జూన్ 17: మండలంలోని బుధరావుపేటలో బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఎద్దును వధించిన ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రఘుపతి తెలిపారు. బుధరావుపేట గ్రామానికి చెందిన జాకీర్‌హుస్సేన్ మరో నలుగురు కలిసి ఎద్దును వధించినట్టు గ్రామ కార్యదర్శి రజిత ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట,జూన్17: జీవో నంబర్1ని ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసు కోవాలని పీడీఎస్‌యూ నర్సంపేట డివిజన్ కార్యదర్శి కొమ్ముక రవి అన్నారు. సోమవారం నర్సంపేటలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, స్టేషనరీని పాఠశాలలో విక్రయిస్తున్నారని అన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజు, రమేశ్, వెంకటేశ్, బాలు పాల్గొన్నారు.

19న నర్సంపేటలో సదరం క్యాంపు

నర్సంపేట, జూన్17: నర్సంపేటలోని జిల్లా ఆస్పత్రిలో ఈనెల 19న సదరం క్యాంపును నిర్వహిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్ తెలిపారు. ఆర్థో, మూగ, చెవిటి విభాగంలో మీ సేవ ద్వారా నిర్దేశిత తేదీల్లో స్లాట్ బుక్ చేసుకున్న వారు మాత్రమే ఈ క్యాంపున కు రావాలని సూచించారు. ప్రతి ఒక్కరినీ వైద్యులు పరీక్షించి సర్టిఫై చేస్తారని అన్నారు. ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు డయల్ యువర్ వరంగల్-2 డీఎం

హనుమకొండ చౌరస్తా, జూన్ 17 : ఆర్టీసీ వరంగల్–2 డిపోకు సంబంధించిన మంగళవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఎం సురేశ్ తెలిపారు. హనుమకొండ నుంచి ములుగు, పస్రా, ఏటూరునాగారం, మంగపేట రూట్లలో తిరిగే బస్సులకు సంబంధించి ఆత్మకూరు, ములుగు, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట మండల ప్రయాణికులు తమ సలహాలు, సూచనలను 99592 26048 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.

ఇద్దరు డీసీపీల బదిలీ

సెంట్రల్ జోన్‌కు షేక్ సలీమా, జనగామకు రాజమహేంద్ర నాయక్ నియామకం

సుబేదారి, జూన్ 17 : వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో ఇద్దరు డీసీపీలు (నాన్‌క్యాడర్)బదిలీ అయ్యారు. సెంట్రల్ జోన్ డీసీపీగా పని చేస్తున్న ఎంఏ బారి బదిలీ కాగా, ఆయన స్థానంలో షేక్ సలీమాను నియమించారు. ఇంటెలిజెన్స్ విభాగంలో పని చేస్తున్న రాజమహేంద్ర నాయక్ జనగామ డీసీపీగా నియమించారు. జనగామలో పనిచేస్తున్న సీతారాం డీజీపీ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

పెళ్లి కూతురు తండ్రికి బుజ్జగింపులు

కల్యాణలక్ష్మి చెక్కు విషయంలో అధికారుల తంటాలు

ఖానాపురం, జూన్ 17: పెళ్లి కూతురు పేరు మీదే కల్యాణలక్ష్మి చెక్కు ఇచ్చిన విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు ఆమె తండ్రిని బుజ్జగించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. అతడిని తహసీల్దార్ కార్యాలయానికి రప్పించి లెటర్‌లో సంతకం చేయమని ఒత్తిడి తెచ్చారు. దీంతో విసుగుచెందిన అతడు తనకు తెలియకుండా తన కూతురికి చెక్కు ఎలా ఇస్తారని ఆగ్రహించి వెళ్లిపోయాడు. ఆ తర్వాత పెళ్లి కూతురు తండ్రి ఇంటి వద్దకు వెళ్లి ఇరుగుపొరుగు వారితో ఆయన కూతురు ఇక్కడ పెరగలేదు మేనమామల దగ్గర పెరిగిందని చెప్పాలని వారిని ఒప్పించే ప్రయత్నం చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారితోనే విచారణ చేయడం ఎంత వరకు సమంజసమని పెళ్లికూతురు తండ్రి వాపోతున్నాడు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

కరీమాబాద్, జూన్ 17: ఆర్థిక ఇబ్బందులతో రెండు రోజుల క్రితం విషం తీసుకుని ఆత్మహత్యకు పాల్పడిన అల్లిపురానికి చెందిన సోమేశ్వర్ (28) ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతుడికి భార్య, 11 నెలల బాబు ఉన్నాడు.

మాంసం దుకాణాల తనిఖీ

కరీమాబాద్, జూన్ 17: వరంగల్ మహానగరపాలక సంస్థ అధికారులు సోమవారం మాంసం దుకాణాలను తనిఖీ చేశారు. అండర్‌రైల్వే గేట్ ప్రాంతంలోని మాంసం దుకాణంలో మాంసాన్ని ఫ్రిడ్జ్‌లో ఉంచి అమ్మకాలు చేయడం ద్వారా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని సోషల్ మీడియా ద్వారా తెలవడంతో తనిఖీలు చేపట్టి జరిమానా విధించారు. ఈ తనిఖీలో శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, సిబ్బంది గాదె కుమార్ పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

చెన్నారావుపేట, జూన్ 17: మండలంలోని జల్లిలో సోమవారం తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గీత కార్మికుడు మెరుగు సంపత్ కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి జారి కిందపడ్డాడు. స్థానికులు ఎంజీఎం దవాఖానకు తరలించారు. కాగా విషయం తెలిసిన గౌడ సంఘం కుల పెద్దలు గంధం భాస్కర్, అంబాల క్రాంతి, బాబులు సంపత్‌ను పరామర్శించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ Urgent Requirement for Corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali: 12th & Best Talking Skills. Vacancies-30, Sal+Incentives etc., Job Location: HNK. Cont: 9032744373.
NTW-7701

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్; డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

శ్మశానవాటికలో కనీస వసతులు కరువు

నడవానికి దారి లేదు.. బర్నింగ్ ప్లాట్‌ఫాంపై కప్పూ లేదు

కరీమాబాద్, జూన్ 17: శ్మశానవాటికలో కనీస వసతులు కరువయ్యాయి. అసలే తమ వారు పోయారని దుఃఖంలో ఉండే వారికి అక్కడ ఉన్న సమస్యలను చూసి మరింత బాధ కలుగుతోంది. ఉర్సు బైపాస్ రోడ్డులోని డీకేనగర్‌ను ఆనుకుని ఉన్న శ్మశానవాటిక అధ్వానంగా ఉంది. లోనికి వెళ్లేందుకు కనీసం దారి కూడా సక్రమంగా లేదు. దీనికి తోడు బర్నింగ్ ప్లాట్ ఫాం పైకప్పు లేదు. దీంతో వానకాలంలో వర్షం వస్తే కట్టే కాలే పరిస్థితులు లేకుండా పోయాయి. ఇప్పటికైనా అధికారులు శ్మశానవాటికలో కనీస వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి


అర్జీలను స్వీకరిస్తున్న ఏఈ పెద్ది రవళీరెడ్డి

రాయపర్తి, జూన్ 17: విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించడంతోపాటు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి సోమవారం శాఖ ప్రజావాణి కార్యక్రమాన్ని చేపడు తున్నట్లు రాయపర్తి సెక్షన్ ఏఈ పెద్ది రవళీరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రం లోని విద్యుత్ సబ్ స్టేషన్‌లోని తన కార్యాలయంలో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. విద్యుత్‌శాఖ మండల సబ్ ఇంజినీర్ కీర్తన, లైన్‌మెన్ బడితపురం వెంకన్న, సిబ్బంది ఎనగందుల ప్రవీణ్‌కుమార్, జంపాల మహేశ్, ఆకారపు రాజశేఖర్, కసిరబోయిన రంజిత్‌కుమార్, దూడయ్య పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ

కాశీబుగ్గ: నగరంలోని 13వ డివిజన్ దేశాయిపేటలోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో సోమవారం విద్యుత్ ప్రజావాణి నిర్వహించారు. స్థానికుల సమస్యలను విద్యుత్ ఏఈ అజయ్ ఫిర్యాదులను స్వీకరించారు. కార్పొరేటర్ సురేశ్‌జోషి, ఫోర్‌మెన్ రవి కుమార్, భిక్షపతి పాల్గొన్నారు.

నాటి ఉపాధ్యాయులతో విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సంగెం, జూన్ 17: మండలంలోని మొండ్రాయి జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1998–99 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఒక్కచోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకు న్నారు. ఆనాటి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు జయ, రాఘవేందర్‌రావు, పద్మావతి, రాజును విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. పాఠశాలకు కంప్యూటర్ అందించేందుకు ఆనాటి హెచ్ఎం సత్యనారాయణ రూ.10వేలు ఇవ్వగా, మిగతా డబ్బులను విద్యార్థులు ఇవ్వనున్నారు.

పార్కింగ్ చేసిన టిప్పర్ చోరీ

కాశీబుగ్గ, జూన్17: మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కెనాల్‌పై పార్కింగ్ చేసిన టిప్పర్ చోరీకి గురైనట్లు సీఐ తుమ్మ గోపి తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. ధర్మసాగర్ మండ లానికి చెందిన ముప్పారపు దుర్గారాజుకు రెండు టిప్పర్లు ఉన్నాయి. ఈ నెల 9న ఇసుకను అమ్మవారిపేటలో అన్‌లోడ్ చేసిన డ్రైవర్ శేఖర్ ములుగురోడ్డులోని దత్తక్షేత్రం సమీపంలో టీఎస్ 25టి 4441 నంబర్ గల టిప్పర్ పార్కింగ్ చేశాడు. 10వ తేదీన ఉదయం వచ్చి చూడగా టిప్పర్ కనబడలేదు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ దొరకలేదు. గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారని, దాని విలువ రూ.26లక్షలు ఉంటుందని తెలిపారు. వెంటనే మట్టెవాడ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా భగవద్గీత పారాయణం

కాశీబుగ్గ, జూన్17: నగరంలోని ములుగు రోడ్డులో గల దత్తపీఠం జగద్గురువు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వరద దత్త క్షేత్రంలో సామూహిక శ్రీ భగవద్గీత పారాయణం చేశారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో అర్చకులు రాపాక గోపీకృష్ణ శర్మ, ట్రస్ట్ సభ్యులు వైవీ వామన్‌రావు, శివరామకృష్ణ ప్రసాదు, తోట శివకుమార్, నిమ్మల యుగంధర్, జూలూరి శ్రీనివాస్, కేతిరెడ్డి విజేందర్‌రెడ్డి, మేడిశెట్టి కుమారస్వామి, వడ్డే రవీందర్, వడిచర్ల శ్రీనివాస్, ఓంప్రకాశ్, మాతృ మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

భగవద్గీత పారాయణంలో పాల్గొన్న భక్తులు

శివాలయంలో అభిషేకాలు, అర్చనలు

పర్వతగిరి, జూన్ 17: మండల కేంద్రంలోని పర్వతాల శివాలయంలో సోమవారం అభిషేకాలు, అర్చన కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివయ్యను భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదానం కార్యక్రమా నికి భక్తులు హాజరై ప్రసాదాలను స్వీకరించారు.

శివకేశవులకు పూజలు

నెక్కొండ, జూన్ 19: స్థానిక శ్రీరామలింగేశ్వర ఆలయంలో శివకేశవులకు నిర్జల ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకుడు బీవీఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో బ్రహ్మసూత్ర సహిత శ్రీరామ లింగేశ్వరుడికి పంచామృతాలతో రుద్ర నమక, చమక సహితంగా అభిషేకం చేశారు. శ్రీరామలింగేశ్వరసేవాసమితి బాధ్యులు గన్ను సత్యం, దొడ్డ విజయ్, మార్త రాజు పాల్గొన్నారు.

నిధులున్నా పనులు ప్రారంభించరేం

రోడ్డు నిర్మించాల్సిన ప్రాంతాన్ని చూపుతున్న మాజీ ఎంపీపీ అశోక్

చెన్నారావుపేట,జూన్ 17: